# పీడకల

ఆఫీసు నుండి ఇంటికి వచ్చిన కుమార్ తాళం తీసి లోపలకి అడుగు పెట్టేసరికి ఇల్లంతా చిందర వందరగా కనిపించింది. ఇంట్లో వస్తువులన్నీ చెల్లా చెదురుగా పడున్నాయి. ఇంట్లో ఆడ మనిషి లేనిలోటు ఎత్తి చూపుతున్నాయి. అది చూసే సరికి అతని నోటి నుండి చిన్నగా నిట్టూర్పు వెలువడింది. ఆలోచించే కొద్దీ అతనికి తప్పు తనదేనేమో అనిపించసాగింది.

భోజనం చేసి డాబా మీదకు వెళ్ళి పడుకున్నాడు. అమావాస్య కావడం వల్ల ఆకాశం నిండి చుక్కలు నిండుగా వున్నాయి. కానీ అన్ని చుక్కలున్నా చందమామ లేని లోటు తెలుస్తూనే వుంది. ఆ నక్షత్రాలన్నీ కలిసినా చందమామ ఇచ్చే వెలుగుని, హాయిని ఇవ్వలేక పోతున్నాయి.

కుమార్‌కి భార్య జ్ఞాపకం వచ్చింది. సుచిత్ర ఎందుకు అలాంటి పని చేసింది. అలా చెయ్యకుండా ఉంటే బాగుండును అనిపించిదతనికి.

కానీ తనామెను నిర్లక్ష్యం చెయ్యడం వల్లే ఆమె అలా చేసిందని మనసుకు తట్టేసరికి కుమార్ నోరంతా చేదుగా తయారయ్యింది.

"తప్పు తనదేనా?" అని ప్రశ్నించుకుంటే అతని లోని మరో మనిషి 'అవును. నిస్సందేహంగా నీదే' అని సమాధానమిచ్చాడు.

'ఎలా?' అనడిగాడు మళ్ళీ. సిగ్గు లేకుండా మళ్ళీ ఎలా అనడుగుతున్నావా! నీకు తెలియదు!' అని కసిరాడు అతనిలోని మరో మనిషి.

అందమైన భార్యను ఇంట్లో వుంచుకుని అతనెంతో చెత్తగా తిరిగాడు. ఎన్నో రాసలీలు జరిపాడు. ఆఫీసులో పనెక్కువ ఉంటుందని టైపిస్టు కమలతో, క్యాంప్‌లని చెప్పి మిసెస్ మార్గరెట్ తో కామకేళి జరిపాడు. విహారాలు చేశాడు.

అర్ధ రాత్రి ఇంటికి చేరినప్పుడు అందగా ముస్తాబై ఉన్న భార్య ప్రక్కన చేరితే, ఆమెను పట్టించుకోకుండా అలసిన దేహంతో గుర్రుపెట్టి నిద్రపోయేవాడు.

ఆఖరికి సిగ్గు విడిచి సుచిత్ర ఒకటి రెండు సార్లు తన కోరిక తీర్చమంటే విసుక్కుని కసురుకునే వాడు.

వీటన్నిటి ఫలితం.. సుచిత్ర బరితెగించింది. కాదు... అలా ప్రవర్తించేలా అతనామెను నిర్లక్ష్యం చేసేవాడు.

మగవాడికో నీతి... ఆడదానికో నీతా? ఇంట్లో అవసరాలు తీర్చే అందమైన భార్య ఉన్నా తను మాత్రం మగవాడినన్న అహంకారంతో బైట సుఖాల కోసం వెంపర్లాడాడు. కానీ అదే పని భార్య చేస్తే సహించలేక పోతున్నాడు.

సుచిత్ర చాలా సార్లు అడిగేది "ఏమండీ ఈ రోజు త్వరగా రండి, సినిమాకు వెడదాం. మనం కలిసి వెళ్ళి చాలా రోజులయ్యింది" అని.

తను ఆ మాటలు విననట్టే ప్రవర్తించే వాడు. "అసలు భార్య అనే ఓ మనిషి ఇంట్లో ఉందని, ఆమెకు కోర్కెలుంటాయని మీకు అనిపించడం లేదా?" అని రాత్రులు గోల చేసేది.

ఏదీ తను పట్టించుకుంటే కదా! అందుకే పక్కింటి సుకుమార్‌తో సంబంధం పెట్టుకుంది. అది ఒక రోజు తన కంట పడ్డంతో తన మనసు పగిలింది. బుర్ర తిరిగి పోయింది. ఆవేశం లావాలా పొంగింది.

ఏ మగడు తన భార్యను ఆ పరిస్థితుల్లో చూస్తే తట్టుకోగలడు! అందుకే గొడ్డును బాదినట్లు బాది పుట్టింటికి తరిమేశాడు.

ఇప్పుడు ఒంటరి తనం అతడ్ని బాగా క్రుంగదీస్తోంది. త్వరలోనే అతనికి హోటల్ తిండికి, ఇంటి తిండికి, బైట ఆడదానికి. ఇంటి ఆడదానికి తేడా తెలిసొచ్చింది.

ఈ రోజున కమల అతన్ని విడిచి ఓ సుబ్బారావు కౌగిలి చేరింది. మార్గరెట్ కొత్త ఆఫీసర్‌తో కులుకుతోంది. అతను మాత్రం మధ్యలో వెధవయ్యాడు.

ఒంటరి తనం కుమార్‌కి భరించరానిదిగా తయారైంది. అతనికి అనుక్షణం భార్య గుర్తుకు రాసాగింది. ఒకప్పుడు ఆమెతో గడిపిన మధుర క్షణాలు గుర్తుకు వచ్చి అతడ్ని వేధించసాగాయి. క్రమంగా భార్య విలువ తెలిసి రాసాగింది.

ఇంతవరకు జరిగింది ఓ పీడకలగా మర్చిపోయి మళ్లీ నూతన జీవితం ప్రారంభించాలన్న నిర్ణయాని కొచ్చాడు కుమార్.

వెంటనే భార్యను తీసుకురావడానికి అత్త వారింటికి బయలు దేరాడు.

— తుర్లి రాజగోపాల్

# అబ్బే! అదేంలేదు!



సన్నీ డియోల్ తమ్ముడు బాబీ డియోల్‌తో నీలమ్ ప్రేమాయణం సాగిస్తోందన్న విషయం అందరికీ తెలిసిందే. ఆ కారణంగానే సన్నీడియోల్ పైకి ఏకారణం చెప్తున్నప్పటికీ కావాలనే నీలమ్‌తో నటించడానికి అంగీకరించ డంలేదని అనుకుంటున్నారు.

# పెళ్ళిళ్ళ పత్రికల గిరాకీ

ఓ తరహా పత్రిక విజయవంతమయిందంటె, ఓ సినిమా బాగా ఆడితే దాని నకళ్ళుగా సినిమాలు తీసే ధోరణిలో — అదే తరహా పత్రికల్ని పోటీలు పడుతూ పెట్టేస్తారు. స్వంత ఆలోచనలూ విభిన్నమైన వూహాలూ ఎక్కువ మందిలో త్వరగా పుట్టుకురావు.

హాహావ్‌లో ఓ దంపతులు రెండు పక్షపత్రికల్ని — చెరీ బ్లోజమ్స్, లోటస్ బ్లోజమ్స్ అనే పేర్లతో నాలుగేండ్ల క్రితం ప్రారంభించగా, అవి ఇప్పుడు విపరీతమైన అమ్మకాలతో యూరప్ అంతటా విజయవిహారం చేస్తున్నాయి. చివరకు, చైనాలో ఒక రాష్ట్రంలో ఇటువంటి పత్రిక ఒకటి ప్రారంభమయి విపరీతంగా అమ్ముడుపోతోంది.

చెర్రీ బ్లోజమ్స్, లోటస్ బ్లోజమ్స్ పత్రికల్లో వరుడుగాని, వధువుగాని కావలసినవాళ్ళు తమ పేరు, వివరాలు ప్రచురించేందుకు మూడు సం.లకు 500 డాలర్ల చొప్పున రుసుం చెల్లిస్తారట. సమాజంలో తలయెత్తే కొత్త అవసరాలకు సరిపడ్డా విభిన్న తరహా పత్రికలు రూపుదిద్దుకోవలసిన అవసరం ఎంతగానో వుంది. అంతేగాని కార్బన్ కాపీల్లా పత్రికలు పుట్టుకొస్తే ఏం రాణిస్తాయి?

— ఏ. చక్రవర్తి